రేపట్నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఈ నెల 18వ తేదీ నుంచి ఎపి ఈసెట్-2025 కౌన్సెలింగ్‌కు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, సహాయ కేంద్రం కోఆర్డినేటర్ కె.నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18, 19 తేదీల్లో ఫీజు చెల్లింపు, 18 నుంచి 19 వరకు ఆన్‌లైన్ సర్టిఫికేట్ వెరిఫికేషన్, 18 నుంచి 20 వరకు ఆప్షన్ల నమోదు, 21న ఆప్షన్ల మార్పు, 23 నుంచి 25వ తేదీ వరకు కళాశాలకు రిపోర్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.

చలో కలెక్టరేట్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

విద్యారంగ సమస్యలపై...

విద్యార్థుల పోరుబాట

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చలో కలెక్టరేట్
- పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట
- సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవిత్ర, చందు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు బుధవారం పోరుబాట పట్టారు. చలో కలెక్టరేట్‌లో భాగంగా నగరంలోని 80 అడుగుల రోడ్డు నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. డిగ్రీ అడ్మిషన్లు తక్షణం ప్రారంభించాలని, డబుల్ మేజర్ సబ్జెక్టు విధానం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు తల్లికి వందనం పథకం అందజేయాలని తదితర నినాదాలను ర్యాలీ పొడవునా హోరెత్తించారు. కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పవిత్ర, డి.చందు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలు వచ్చి రెండు నెలలు కావస్తున్నా డిగ్రీ ప్రవేశాలు చేపట్టకపోవడంతో విద్యార్థులకు నష్టం వాటిల్లుతోందన్నారు. డిగ్రీలో డబుల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో డబల్ మేనేజర్ విధానాన్ని తెస్తామని హామీనిచ్చారని గుర్తుచేశారు. పిజి విద్యార్థులకు 77 జిఒను రద్దు చేస్తామని, ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచుతామని చెప్పారని తెలిపారు. ఒక పక్క మేజర్, మైనర్ విధానం వల్ల డిగ్రీ చదవలేని పరిస్థితిలో విద్యార్థులు ఉంటే ఇంటర్న్‌షిప్ భారం మరింత ఎక్కువవుతోందన్నారు. ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి ఏడాది గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, తల్లికి వందనం వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో రూ.6,400 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీ అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట

కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు మూకుమ్మడిగా వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. వారిని నెట్టుకుంటూ విద్యార్థులు ముందుకెళ్లే క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. ఒకానొక దశలో విద్యార్థులపై కేసులు పెడతామని పోలీసులు భయపెట్టినా వారు వెనక్కి తగ్గలేదు. దీంతో కొందరిని మాత్రమే కలెక్టరేట్‌లోకి అనుమతిస్తామని చెప్పడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు, కొందరు విద్యార్థులతో కలిసి లోపలకు వెళ్లారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశంలో ఉండడంతో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఖగేష్, ఉపాధ్యక్షులు సిహెచ్.రాజు, జిల్లా కమిటీ సభ్యులు జయరాం, టౌన్ కమిటీ సభ్యులు కార్తీక్, శివ, నందిని, నందు, మంజుల, సౌజన్య, సంజన, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

18 నుంచి గ్రామసభలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

బంగారు కుటుంబాల తుది జాబితా తయారీకి ఈనెల 18 నుంచి 25వ తేదీ లోగా గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ జాబితాను సచివాలయ సిబ్బంది ఆధ్వర్యాన పరిశీలించి, అవసరమైతే కొత్త కుటుంబాలను చేర్చనున్నారని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమంపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన శిక్షణా సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం కన్సల్టెంట్ బి.బలరాం బంగారు కుటుంబాల ఎంపిక, దత్తత విధానాలపై అధికారులకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నాటికి తుది జాబితాలో ఉన్న కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలను ఆర్థికం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలపరంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందుకోసం మార్గదర్శకులను త్వరగా గుర్తించి, వారి పరిధిలోని బంగారు కుటుంబాలకు దత్తత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రూట్స్ యాప్ ద్వారా ప్రజల నుంచి వివరాలను సేకరించాలని సూచించారు.

దత్తత ప్రక్రియలో జాప్యం వద్దు

జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన 75,566 బంగారు కుటుంబాల్లో కేవలం 9,494 కుటుంబాలు (12.56 శాతం) మాత్రమే దత్తతకు ఎంపికయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. పలాస, జి.సిగడాంలో దత్తత శాతం చాలా తక్కువగా ఉండగా, మెళియాపుట్టిలో వంద శాతం, శ్రీకాకుళం (అర్బన్)లో 94.98 శాతం పురోగతి నమోదైందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి దత్తత ప్రక్రియ పూర్తి కావాలని స్పష్టం చేశారు. డేటా ఎంట్రీలో తప్పులు ఉండరాదని, కొన్ని మండలాల్లో మార్గదర్శకుల గుర్తింపు ఆలస్యమవుతుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పి-4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, టెక్కలి ఆర్‌డిఒ కృష్ణమూర్తి, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ప్రణాళిక విభాగం అధికారులు, నియోజకవర్గ విజనరీ ప్లాన్ సభ్యులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలతో బిఎల్‌ఒలు

తప్పుల్లేని ఓటరు జాబితా లక్ష్యం

శ్రీకాకుళం సిటీ: తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారీ కోసమే బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రం 200 నుంచి 251 వరకు బూత్ లెవల్ అధికారులకు ఎన్నికల జాబితా నిర్వహణ (ఎలక్టోరల్ మేనేజ్‌మెంట్) శిక్షణా కార్యక్రమాన్ని రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో బుధవారం నిర్వహించారు. బిఎల్‌ఒలకు ఓటర్ల జాబితా, క్లయిమ్స్, బిఎల్ఒ అప్లికేషన్, ఇసిఐ వెబ్‌సైట్‌పై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటి సర్వే విధానంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. 18 ఏళ్లు దాటిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్నట్లు చెప్పారు. శిక్షణలో తహశీల్దార్ ఎస్.గణపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జి.కె శ్రీనివాసరావు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

విత్తనాలు మొలకెత్తలేదని ఆవేదన చెందుతున్న మహిళా రైతు

చినుకు రాలదు... విత్తు మొలవదు

వజ్రపుకొత్తూరు: వేసవిలోనే వర్షాలు కురవడంతో ఖరీఫ్ పనులు ప్రారంభించిన రైతుల్లో నేడు నైరాశ్యం అలుముకుంది. విత్తనాలు చల్లినా వర్షాల్లేకపోవడంతో విత్తనాలు మొలకలు రాని పరిస్థితి నెలకొంది. దుక్కి చేసిన పొలాలు మట్టి పెళ్లలతోనే దర్శనమిస్తున్నాయి. ఒక ప్రాంతంలో వర్షం కురిసి, మరో ప్రాంతంలో చినుకు జాడ లేని విచిత్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. ఇదే వర్షాభావ పరిస్థితులు మరో నాలుగైదు రోజులు కొనసాగితే మళ్లీ కొత్తగా విత్తనాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత

పోలీసుల తీరును నిరసిస్తూ మాజీ మంత్రి అప్పలరాజు ధర్నా

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించిన అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ వద్ద బుధవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మండలంలోని చిన్నబాడాంలో మంగళవారం రాత్రి టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య కొట్లాటలో సంబంధం లేని ముగ్గురు వైసిపి కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి విడిచిపెట్టకపోవడంపై బాధిత కుటుంబసభ్యులు, వైసిపి నాయకులతో కలిసి బుధవారం పోలీస్‌స్టేషన్ వద్ద బైఠాయించారు. విచారణ అనంతరం ఉదయాన్నే విడిచిపెడతామని ఎందుకు విడిచిపెట్టలేదని ప్రశ్నించారు. గాయపడిన టిడిపి కార్యకర్తలు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు. గొడవ వద్ద లేని వారిని తీసుకొచ్చి ఎలా విచారణ చేస్తారని అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొట్లాటకు సంబంధం లేని వారిపై కేసులు కట్టడంపై ఎస్‌పి విచారణ చేపట్టి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. తప్పు చేస్తే కేసులు నమోదు చేయాలని, గొడవకు సంబంధం లేని వారిపై కేసులు కట్టడం సరికాదన్నారు. పోలీసుల చర్యలతో గ్రామాల్లో గ్రూపులు తయారవుతున్నాయని విమర్శించారు. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని సిఐ పి.సూర్యనారాయణ, రూరల్ సిఐ తిరుపతిరావు కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేకపోతే మళ్లీ వచ్చి ధర్నా చేస్తానని అనుచరులతో కలిసి వెనుదిరిగారు.

హామీలను గాలికొదిలేసిన బాబు

వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

ప్రజాశక్తి - నరసన్నపేట

ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. అధికారంలోకొచ్చాక ఇచ్చిన హామీలను చంద్రబాబు గాలికొదిలేశారని విమర్శించారు. మండలంలోని ఉర్లాంలో గల ఒక ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు సూపర్ సిక్స్ హామీల గురించి మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికే ప్రజల్లో చంద్రబాబును నమ్మి మళ్లీ మోసపోయామని భావన మొదలైందన్నారు. సంక్షేమ పథకాల సారథి, మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలకు వస్తున్న ప్రజాదరణ దీనికి నిదర్శనమని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట తప్పి ప్రజలను మోసం చేశారని, వాటిని గ్రామస్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలు, అరాచకాలను ప్రజలకు చెప్పాలన్నారు. ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు నయవంచన చేసిందని, ప్రజల్లో ఇప్పటికే తిరుగుబాటు మొదలైందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మురళీధర్, జెడ్‌పిటిసి సభ్యులు చింతు రామారావు, వైసిపి మండల అధ్యక్షులు లుకలాపు రవి, పలు విభాగాల అధ్యక్షులు రాజపు అప్పన్న, కెసిహెచ్ గుప్తా, పి.ఆదిలక్ష్మి, గురుగుబెల్లి వెంకటరమణి, బగ్గు రమణయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణదాస్

ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు తదితరులు

మధ్యవర్తిత్వం అత్యుత్తమ మార్గం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం లీగల్

కక్షిదారుల సమస్యలను స్వచ్ఛందంగా, త్వరితగతిన, పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అత్యుత్తమ మార్గం మధ్యవర్తిత్వం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. న్యాయ వ్యవస్థపై భారం తగ్గించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యాన స్థానిక జిల్లా కోర్టు భవనం నుంచి డే అండ్ నైట్ కూడలి వరకు న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ విద్యార్థులు, కోర్టు సిబ్బందితో బుధవారం ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వానికి సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన మధ్యవర్తిత్వంపై న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మధ్యవర్తిత్వం పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ అని, ఇందులో న్యాయస్థానం జోక్యం లేకుండా కక్షిదారుల మధ్య ఒప్పందం కుదురుతుందన్నారు. మధ్యవర్తి సూచనలతో షరతులు రూపొందించి, స్పష్టమైన ఒప్పంద పత్రాన్ని తయారు చేస్తారని తెలిపారు. ఇది ఆంతరంగికమైన, స్నేహపూర్వక పరిష్కార విధానమని వివరించారు. అనంతరం మధ్యవర్తిత్వానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు పి.భాస్కరరావు, సిహెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్.ఎం ఫణికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శివప్రసాద్, కార్యదర్శి పి.దామోదరరావు, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎవరేం చేసినా ఎయిర్‌పోర్టు ఆగదు

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

ఎవరు ఆందోళలు, ధర్నాలు, యాత్రలు, చేసినా నియోజకవర్గంలో కార్గో ఎయిర్‌పోర్టు నిర్మాణం ఆగదని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో అధికారులతో, టిడిపి నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంగా జిల్లా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో మూలపేట పోర్టు నిర్మాణం వేగవంతమవుతుందన్నారు. పలాసలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. ఎయిర్‌పోర్టుతో పిల్లలకు ఉద్యోగాలు, భూములకు విలువ పెరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం, వారి పిల్లలకు ఉద్యోగాలు ఇంకేం కావాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ముందుకు వెళ్దామన్నారు. తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. ఆర్‌డిఒ జె.వెంకటేష్ మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్టు కోసం 1200 ఎకరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అందులో 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. మిగిలిన వెయ్యి ఎకరాలు జిరాయతీ భూముల నుంచి సేకరిస్తున్నామన్నారు. వజ్రపుకొత్తూరు, మందస మండలాల పరిధిలోని మెట్టూరు, అనకాపల్లి, చీపురపల్లి గ్రామాల్లో ఎక్కువ శాతం భూమిని సేకరిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా గ్రామాలకు ఇబ్బందులు లేకుండా భూములను సేకరిస్తున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్టుకు సంబంధించి నిర్మాణానికి మూడు విడతలుగా భూపరీక్షలు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 25 కిలోమీటర్ల మేర ఎటువంటి కొండలు, విద్యుత్ లైన్లు లేకుండా సర్వే చేస్తున్నామన్నారు. నష్టపరిహారం కోసం ప్రభుత్వం ప్రస్తుతం చర్చించడం లేదని తెలిపారు. కార్యక్రమంలో మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల తహశీల్దార్లు ఎం.శ్రీకాంత్, డి.సీతారామమూర్తి, టి.కళ్యాణచక్రవర్తి, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగెడ్డ వెంకన్నచౌదరి, టిడిపి నాయకులు విఠల్‌రావు, దువ్వాడ హేమబాబుచౌదరి, సూరాడ మోహనరావు, రట్టి లింగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

హత్య వెనుక ఉన్నదెవరు?

- సత్తారు గోపి మర్డర్‌పై పోలీసుల సమగ్ర దర్యాప్తు
- అన్ని కోణాల్లోనూ విచారణ
- నేరంతో సంబంధం ఉన్న వ్యక్తుల అన్వేషణ
- దర్యాప్తును నేరుగా పర్యవేక్షిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ఫరీదుపేటలో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

జిల్లాలో సంచలనం రేకెత్తించిన ఫరీదుపేట ఉప సర్పంచ్ పుణ్యవతి భర్త, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్, వైసిపి నాయకుడు సత్తారు గోపి హత్యపై పోలీసులు లోతైన విచారణ చేస్తున్నారు. ఈ గ్రామంలో నేర నియంత్రణే లక్ష్యంగా ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి నేరుగా దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. ఆయన ప్రత్యక్ష పర్యవేక్షణలో డిఎస్‌పి, నలుగురు సిఐలు, పది మంది ఎస్ఐలు హత్య కేసు విచారణ చేస్తున్నారు. ఈనెల 11వ తేదీన జరిగిన ఈ హత్యలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయాలని పోలీసులు భావిస్తున్నారు. ఎఫ్ఐఆర్ 12 మందిపై నమోదు చేయగా, 11 మంది పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మరోవైపు హత్య కేసులో కీలక నిందితుడు రెండు రోజుల కిందట పరారైనట్లు తెలుస్తోంది. ఈ కేసులో నిందితులను పోలీసులు విచారణ చేయగా, ప్రత్యక్ష దాడిలో మరో నిందితుడు ఉన్నట్లు సమాచారం. ఈ నిందితుని కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరు వ్యక్తుల కోసం ప్రత్యేక బృందాలు అన్వేషణ సాగిస్తున్నాయి. 13 మంది లభిస్తే దాదాపుగా దర్యాప్తు చివరి దశకు చేరి, అరెస్టు చేసే అవకాశం ఉంది.

గ్రామంలో నేర చరిత్ర పెగుతుండడంపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో తొలగించాలన్న లక్ష్యంతో ఎస్‌పి మహేశ్వర రెడ్డి ముందుకు సాగుతున్నారు. 1950 సంవత్సరం నుంచి క్రైమ్ రికార్డులను పోలీసులు తీశారు. 114 కేసులు నమోదైనట్లు గుర్తించారు. 1950 ప్రాంతంలో రాజకీయ ఆధిపత్యానికి సంబంధించి రెండు హత్యలు, 2021లో ఒకటి, 2022లో ఒకటి, 2024లో ఒకటి, 2025లో ఒకటి చోటుచేసుకున్నాయి. వివాహేతర సంబంధాలు, కుటుంబ కలహాలు నేపథ్యంలో మరికొన్ని జరిగాయి. గతంలో హత్యా ప్రయత్నాలు సైతం జరిగాయి. ఆధిపత్య పోరు, వ్యక్తిగత కక్షలకు సంబంధించిన కేసులను పోలీసులు పరిశీలిస్తున్నారు. హత్యలతో పాటు ఆస్తులు, పంటల ధ్వంసం, కేస్ అండ్ కౌంటర్ విధానంలో తప్పుడు కేసుల నమోదు వంటివి సైతం పరిశీలిస్తున్నారు.

మృతి చెందిన సత్తారు గోపిపై రౌడీషీట్‌తో పాటు మరో 10 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇళ్లపై, వ్యక్తులపై గతంలో గోపి దాడి చేశారు. మహిళను అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులు గోపిని హతమార్చినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. నిందితుల్లో రౌడీషీటర్లు, గతంలో గోపితో కలిసి ఉన్న వ్యక్తులు సైతం ఉన్నట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వంలో ఎచ్చెర్ల పోలీసులు తప్పుడు కేసుల నమోదు సైతం ప్రస్తుత నేరాలకు కారణంగా కొందరు విశ్లేషిస్తున్నారు. మరోవైపు సామాన్యులు, విద్యార్థులు, గ్రామస్తులు గ్రామంలో ప్రశాంత వాతావరణం కోసం ఎదురుచూస్తున్నారు. ఒత్తిళ్లను పక్కనపెట్టి మరీ ఎస్‌పి తీసుకుంటున్న చర్యలు ఆ ఆశలకు బీజం వేస్తున్నాయి.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి

ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థి కేంద్రీకృత బోధన అభ్యాసాన్ని ప్రోత్సహించాలని, విద్యా వ్యవస్థపై విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కె.ఎ.రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య పెరిగిందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఇన్‌ఛార్జి హెచ్ఎం పి.రవికుమార్, స్టాఫ్ సెక్రటరీ పి.రామస్వామి నాయుడు, ఉపాధ్యాయులు ఎస్. అరుణ, పి.మోహనరావు, షేక్ షావలి, బి.ఎ.శివరాజ్, సిహెచ్. సుబ్బలక్ష్మి, జి.అప్పారావు, కె. ఈశ్వరరావు, జి.కుమారి, ఎంవిఆర్. బట్లు, ఎస్.సులోచన రాణి, బోధనేతర సిబ్బంది బి. ధనలక్ష్మి, జి.రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే తీసిన గుంతలు

రోడ్డు పక్కనే తవ్వేస్తున్నారు...

ప్రజాశక్తి- కవిటి

మండలంలో కొత్త వేయబోయే విద్యుత్ స్తంభాల కోసం ప్రస్తుతం తీస్తున్న గుంతలు భవిష్యత్‌కు ఆటంకంగా మారనున్నాయి. కవిటి నుంచి జల్లుపుట్టుగ వయాభైరిపురం, మాణిక్యపురం, ప్రగడపుట్టుగ గ్రామాల పరిధిలో గృహ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు వేరు చేసే నిమిత్తం కొత్తగా 11 కెవి విద్యుత్ లైన్‌కు పనులు చేపడుతున్నారు. అందులో భాగంగా స్తంభాలు వేసేందుకు తీస్తున్న గుంతలు చాలా వరకు రోడ్డుకు సమీపంలోనే తీస్తున్నారు. ఇప్పటికే ఉన్న విద్యుత్ లైన్ లోపలకి ఉన్నా కొత్తలైన్ మాత్రం బయటకు వచ్చేలా గుంతలు తీస్తున్నారు. దీంతో భవిష్యత్‌లో రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం కలగడమే కాకుండా, రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా లేని ప్రదేశాల్లో ప్రజాదాలు సంభవించే అవకాశం పుష్కలంగా కనిపిస్తోంది. కొత్త లైన్ కోసం రోడ్డుకు సమీపంలోను గోతులు తీస్తున్నారని, భవిష్యత్‌లో ఇబ్బందుకు తప్పవని స్థానికులు కూడా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి రోడ్డుకు దూరంగా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొత్త లైన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సాగునీటిని విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ తదితరులు

ఓనిగెడ్డ ద్వారా సాగునీరు విడుదల

ప్రజాశక్తి- బూర్జ

పాలకొండ మండలం విజయరాంపురం గ్రామ సమీపంలో బుధవారం ఓనిగడ్డ ద్వారా తాగునీరును విడుదల చేశారు. పాలకొండ, బూర్జ మండలాలకు సంబంధించి ప్రధాన నీటి వనరుల్లో ఒకటైన ప్రాజెక్టు నీటిని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణలు విడుదల చేశారు. పాలకొండ, బూర్జ మండలాల్లో సుమారు 17 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా ఏడు దశాబ్దాల క్రితమే ఈ ప్రాజెక్టును రూపొందించారన్నారు. ఈ ఏడాది భూములకు సాగునీరు అందించేందుకు వీలుగా రూ.22 లక్షలతో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. సకాలంలో సక్రమంగా సాగునీరు అందించడం జరుగుతుందని, అలాగే మండలంలో ఖరీఫ్‌కు సాగునీరు అందించేందుకు వీలుగా కాలువల్లో లక్షలాది రూపాయతో కాలువల్లో పుడికలు, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఓనిగడ్డను మినీ రిజర్వాయర్‌గా చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎఇ బాలయ్య, పిఎసిఎస్ చైర్మన్ బి.శ్రీరామ్మూర్తి, నీటి సంఘం చైర్మన్ కె.కృష్ణ, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలతో ఎస్ఐ కాంతారావు

ఐజె నాయుడు కాలనీలో కార్డాన్‌సెర్చ్

ఆమదాలవలస: పట్టణంలోని ఐజె నాయుడు కాలనీలో బుధవారం తెల్లవారుజామున పోలీసులు కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్ఐ సీపాన కాంతారావు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు కాలనీలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు ద్విచక్ర వాహనాలకు ఎటువంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ఎస్ఐ కాంతారావు మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలతో పాటు గంజాయి, మాదకద్రవ్యాలు, పేకాట స్థావరాలు వంటి వాటిపై ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సరైన ధ్రువపత్రాలు కలిగి వున్న ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మెమో 57 అమలుపై నిరసన

ఆమదాలవలస : కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్న డిమాండ్‌తో ఆంధ్రప్రదేశ్ 2003 డిఎస్‌సి ఫోరం పిలుపు మేరకు ఈనెల 18న శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఫోరం కన్వీనర్ కొత్తకోట శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమీపంలోని జ్యోతిరావు పూలే పార్కు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మెమో 57కు అర్హత పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ నిరసన ద్వారా తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు.

మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- పొందూరు

మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న అన్నారు. పట్టణంలో మండల న్యాయ సేవా ఆధ్వర్యంలో బుధవారం 'మధ్యవర్తిత్వం - దేశం కోసం' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వలన ఇరువర్గాలకు సమయంతో పాటు ధనం ఆదా అవుతుందన్నారు. జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకూ 90 రోజుల పాటు చేపట్టే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కూన అశోక్, వై.బ్రహ్మాజీ. పి.రామ్మోహన్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. స్థానిక సివిల్ కోర్టు నుంచి సిస్టమ్ కళాశాల వరకూ అవగాహన కల్పిస్తూ ర్యాలీని చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు మంజుల, బ్రహ్మాజీ, అశోక్, కృష్ణారావు, రామ్మోహన్, రాము, కిరణ్‌కుమార్, సంతోష్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: కేసులను శాంతియుతంగా వేగంగా పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వం (మెడియేషన్) ఉపయోగపడుతుందని జూనియర్ సివిల్ జడ్జి బి.రమ్య పేర్కొన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి మోణింగి వారి వీధి వరకు ప్రధాన రహదారిపై న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో న్యాయవాదులు కణితి విజయలక్ష్మి భాయ్, బొడ్డేపల్లి మోహనరావు, తమ్మినేని అన్నంనాయుడు, అన్నెపు సత్య నారాయణ, పైడి వరహా నరసింహం, సాధు ధనుంజయరావు, బి.సీతారాం, వాడవలస రాజేశ్వరరావు, కోర్టు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

పలాస: పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోవాలని పలాస సివిల్ జడ్జి మాధురి అన్నారు. మధ్యవర్తిత్వం దేశం కోసం అనే అంశంపై పలాస మండల న్యాయ సంఘం, జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అధ్యక్షతన న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది కక్షిదారులతో కలిసి కోర్టు నుంచి బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు మధ్యవర్తిత్వంపై పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చర్చల ద్వారా పెండింగ్ కేసులను 90 రోజుల్లో పరిష్కరించుకొని ఉపసంహానం పొందొచ్చు తెలిపారు. కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వానికి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి శిక్షణ పొంది న్యాయవాదుల ద్వారా కేసులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ గని, ఉపాధ్యక్షులు బి.కేర్‌పట్నాయక్, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, తాండ్ర మురళీమోహన్, ఎజిపి పిండి వెంకటరావు, ఎన్.విశ్వేశ్వరరావు, కోత రజినికుమారి, జి.ప్రభాకరావు, ఎల్.చంద్రశేఖరరావు, కె.దేవరాజు, బి.రవికుమార్, చిట్టిబాబు, వి.రవి పాల్గొన్నారు.

కొత్తూరు : ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

పొందూరు : ర్యాలీలో పాల్గొన్న జడ్జి జ్యోత్స్న, కోర్టు సిబ్బంది

ఇచ్ఛాపురం : మధ్యవర్తిత్వంతో కేసులు రాజీపడే అవకాశం ఉందని జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. స్థానిక కోర్టు నుంచి పురవీధుల్లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు : జడ్జి కందికట్ల రాణి ఆధ్వర్యాన మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోర్టు నుంచి కూర్మదాసుపురం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు, వైస్ ప్రెసిడెంట్ రవికిరణ్, సెక్రటరీ సుధాకరరావు, గేదెలు ఫాల్గుణరావు, ఎజిపి రాజు, జానకిరావు, వి.ఫాల్గుణరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సోంపేట : మధ్యవర్తిత్వంపై స్థానిక కోర్టు ఆవరణ నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జడ్జి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీశైలేందర్, సోంపేట సిఐ మంగరాజు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కలెక్టర్‌కు అభినందన

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

వన్ నేషన్ వన్ ప్రొడక్ట్ విభాగంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన జీడిపప్పు దేశస్థాయిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు లయన్స్ క్లబ్ హర్షవల్లి సభ్యులు బుధవారం అభినందనలు తెలిపారు. జిల్లాలో జీడిపప్పు ప్రధాన పంటగా జీవనాధారంగా జీవించే రైతులకు ప్రోత్సాహకాలు కల్పిస్తూ, పంట అభివృద్ధికి చర్యలు తీసుకున్న కలెక్టర్ అవార్డు అందుకోవడంపై జిల్లా వాసులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ లయన్ డా.ఎం.సత్యస్వరూప్, ఫౌండర్ లయన్ హరికా ప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న విప్ అశోక్

ఆపదలో ఆదుకునేలా...

కవిటి: క్లిష్ట పరిస్థితుల్లో, ఏ అవకాశం, ఆదరణ లేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని నెలవంకకు చెందిన బిసాయి శ్రీను రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో రెక్కాడితే గానీ డొక్కాడని శ్రీను పరిస్థితిని స్థానిక నాయకులు విప్ దృష్టికి తీసుకెళ్లారు. శ్రీను పరిస్థితి తెలుసుకున్న విప్ అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.61 వేలు అందించారు. ఈ సందర్భంగా క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలిచిన ఆయన స్థానిక నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్, ఎంపిటిసి మాజీ సభ్యుడు హరికృష్ణ బిసాయి, దొండపాటి దాసు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

టెక్కలి రూరల్: పండ్లు, కాయగూరలు అమ్ముకునే వీధి విక్రయ దారులను కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు నాయకులు కొల్లి యల్లయ్య, నంబూరు షణ్ముఖరావులు డిమాండ్ చేశారు. టెక్కలి పట్టణంలో ఫుట్‌పాత్ కార్మికులకు తోపుడు బళ్ల కార్మికుల సంఘం సమావేశం సిఐటియు కార్యాలయంలో ఉర్జాన మాధవరావు అధక్షతన బుధవారం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు చూపి రోడ్ పక్కన జరిగే వ్యాపారం పోయిందని, వీధి విక్రయదారులుగా బతికే మాకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం లభించడం లేదని అన్నారు. ఐక్యతతో మరింత సంఘ బలాన్ని పెంచుకుందామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యల్.వరదరాజు, యు.మాదవరావు, షిల్లా కృష్ణమూర్తి, బి.తారకేశ్వరరావు, గిన్ని శ్రీను, యు. రాజారావు, జె.మల్లేశ్వరరావు, డి.లవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

మోసం చేసిన నాయకులను నిలదీయాలి

ప్రజాశక్తి- బూర్జ

అధికారం చేజిక్కించుకోవడం కోసం ప్రజలను మోసం చేసిన నాయకులను నిలదీయాల్సిన అవసరం ఉందని, ప్రస్తుతం అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడుతో బాబు ష్యూరిటీ...మోసం గ్యారంటీ అని ఆమదాలవలస వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కొల్లివలసలో నిర్వహించిన మండలస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మోసం చేశారని, అధికారం చేపట్టిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. అధికారం చేజిక్కించుకునేందుకు కల్లబొల్లి మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. ఇంతవరకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. తల్లికి వందనం పేరుతో కాకి లెక్కలు చెబుతున్నారు తప్ప అర్హులైన తల్లులకు ఇంతవరకు డబ్బులు జమ చేసిన పాపన పోలేదన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందజేస్తాం అన్నప్పటికీ అది కూడా అమలు చేయలేదన్నారు. అలాగే 18 ఏళ్లుదాటిన మహిళలకు రూ.1500 చొప్పున అందజేస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ఈరోజుకు ఆ హామీ అతీగతి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లవలసిన బాధ్యత వైసిపి కార్యకర్తలపై ఉందన్నారు. వైసిపి మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్‌పిటిసి బెజ్జిపురం రామారావు, ఎంపిపి ప్రతినిధి కె.నాగేశ్వరరావు, గుమ్మడి రాంబాబు, జల్లు బలరాం నాయుడు, సర్పంచ్‌లు శ్రీరామమూర్తి, వి. కృష్ణ, జడ్డు మహేశ్వరరావు, ఎంపిటిసిలు నరసింహారావు, ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ మండలాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : సమావేశంలో మాట్లాడుతున్న తిలక్

కోటబొమ్మాళి: ప్రజలను మోసం చేయడమే సిఎం చంద్రబాబు నాయుడు ఎజెండా అని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. కోటబొమ్మాళిలో మండల పార్టీ మండల అధ్యక్షుడు సంపతిరావు, హేమసుందర్ రాజు అధ్యక్షతన బుధవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు గ్రావెల్, మైనింగ్ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. చెరువును సైతం వదలడం లేదని అన్నారు. సమావేశంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఉమామల్లయ్య, పొన్నాన మోహన్, బొడ్డు వెంకటరమణ, శివారెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

కూర్మారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే శిరీష

పిఎసిఎస్ అధ్యక్షునిగా కూర్మారావు

పలాస: పలాస పిఎసిఎస్ అధ్యక్షుడుగా మండలంలోని లొద్దభద్రకు చెందిన వంకల కూర్మారావును ప్రభుత్వం నియమించింది. పిఎసిఎస్ డైరెక్టర్లుగా మండలంలోని బ్రాహ్మణతర్లకు చెందిన రఘుపాత్రుని సుధాకర్, బొడ్డపాడుకు చెందిన బొడ్డు దుష్యంత్ ఎంపికయ్యారు. వీరిని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గౌతు శిరీష, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటూ కూటమి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలన్నారు. రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, కుత్తుం లక్ష్మణ్‌కుమార్, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, కిక్కిర ఢిల్లీరావు, దాసరి తాతారావు పాల్గొన్నారు.

కల్వర్టు పనుల ప్రారంభంపై హర్షం

ప్రజాశక్తి- కొత్తూరు

అలికాం-బత్తిలి ప్రధాన రహదారి ఇరువైపులా మురుగు కాలువ నిర్మాణానికి రెండేళ్లుగా దశలవారీగా వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాలు ఆధ్వర్యాన ధర్నాలు, ఆందోళన చేపట్టారు. అప్పటి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు సైతం ఎదుర్కొని పోరాటం చేశారు. దీని ఫలితంగా ప్రభుత్వం రూ.26 లక్షలు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. దీంతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ బుధవారం హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మూసివేసిన ప్రభుత్వ ఖానాను తెఇపించాలన్నారు. పోరాట సమయంలో సహకరించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిల భారత లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పారావు పైడి.యతిరాజు, వైశ్యరాజు ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రమీళ, నిమ్మక అప్పన్న, రాఘవరాజు, శంకర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిర్ల ప్రసాద్

మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

ఎరువుల షాపు తనిఖీ

ఇచ్ఛాపురం: పట్టణంలోని ఎరువుల షాపులను వ్యవసాయశాఖ ఎడిఎ టి.భవానీశంకరరావు, ఎఒ అజయ్‌కుమార్‌లు బుధవారం తనిఖీ చేశారు. ఈ మేరకు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు ఇచ్చిన బిల్లులు పూర్తిగా ఇవ్వాలన్నారు. నిల్వలో ఉన్న ఎరువుల నాణ్యతను నిర్ధారించాలన్నారు. నిల్వ రిజిస్టర్, విక్రయ రిజిస్టర్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ధరలు బోర్డుపై ప్రదర్శించాలన్నారు. మిగులు నిల్వలు, డెలివరీ వివరాలు సమగ్రంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. రైతులకు సరైన మార్గనిర్దేశనం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల సరఫరాలో నాణ్యత, పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

మహిళల భద్రతకే మొదటి ప్రాధాన్యం

ప్రజాశక్తి- రణస్థలం

మహిళల భద్రత జిల్లా పోలీసుశాఖ మొదట ప్రాధాన్యత, బాధ్యతని శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్ వివేకానంద పేర్కొన్నారు. జిల్లాలో నారీశక్తి కార్యక్రమం పేరిట మహిళల భద్రతకు ప్రాధాన్యతా దిశగా మహిళ భద్రతపై విస్తృతస్థాయిలో పట్టణ, గ్రామీణ ప్రజానీకానికి, విద్యార్థులకు జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మండలంలోని లంకపేట కెజిబివి పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు మహిళాభద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు డిఎస్‌పి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మాదకద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. మహిళ రక్షణకు గల చట్టాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సోషల్ మీడియాలో డిజిటల్ అరెస్టు, అసభ్యకరమైన పోస్టులు, ఫొటో మార్ఫింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల భద్రతకు అందుబాటులోకి తెచ్చిన శక్తియాప్‌ను ప్రతి మహిళ ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హైమావతి, జె.ఆర్.పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: సామాజిక సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఐ పి. సత్యనారాయణ అన్నారు. సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శక్తి మొబైల్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పైడి పద్మావతి, జాతీయ సేవా పథకం పిఒ రమేష్ సాహు, అధ్యాపకులు వినోద్ రాజు, గొండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిఎస్‌పి వివేకానంద

పొందూరు: ప్రతిఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వి. సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నారీశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.ఇందిర, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

ప్రజాశక్తి- పలాస

ప్రణాళికాబద్ధంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘానికి సంబంధించి మాస్టార్ ఫాన్ వివరాలను కమిషనర్ ఎన్.రామారావుతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిని ప్రణాళికాబద్ధంగా రాబోయే 20 ఏళ్లలో అభివృద్ధిలో భాగంగా ఈ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించామని చెప్పారు. మున్సిపాలిటీలోని 25 రెవెన్యూ గ్రామాలు, బయట ఉన్న 21 రెవెన్యూ గ్రామాలను కలుపుతూ పారిశ్రామిక, వ్యాపార, నివాస ప్రాంతాలుగా వర్గీకరిస్తూ జాతీయ రహదారిని కలుపుకొని జోన్ల వారీగా విభజించాలన్నారు.

ఎన్నికల పరిశీలకునిగా తోటయ్యదొర

ప్రజాశక్తి- లావేరు

తోటయ్య దొర

టిడిపి సంస్థగత ఎన్నికల పరిశీలకునిగా ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్య దొరను విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం వంగర మండల ఎన్నికల పరిశీలకునిగా టిడిపి నియమించింది. దానికి సంబంధించిన ఉత్తర్వులు టిడిపి మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి వెలువడ్డాయని ఆయన తెలిపారు.

హైస్కూల్ ప్లస్ పాఠశాలలను రక్షించాలి

ప్రజాశక్తి- టెక్కలి

గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో నెలకున్న సమస్యలను పరిరక్షించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చందనరావు కోరారు. ఈ మేరకు టెక్కలి ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉన్న సమస్యలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నిర్బంధ బదిలీ పొందడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. విద్యాపరమైన కార్యకలాపాలపై ఉపాధ్యాయులు వెళ్లడంతో పిజిటి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి వల్ల విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కో ఎడ్యుకేషన్ ఉన్న పాఠశాలల్లో ఖాళీలనూ భర్తీ చేయాలన్నారు. ఇంటర్ విద్యపై నమ్మకాన్ని కల్పించాలన్నారు. ఈయనతో పాటు ఉపాధ్యాయులు కె.కె.రామిరెడ్డి, శ్రీధర్, మోహనరావు, ఆసిరినాయుడు, కె.వి.రమణ ఉన్నారు.

ఉపాధ్యాయునికి అభినందనలు

ప్రజాశక్తి- టెక్కలి

మండలంలోని గంగాధరపేటకు చెందిన ప్రాథుక పాఠశాల ఉపాధ్యాయుని భవానీని చొరవతో 20 మంది విద్యార్థులను చేర్పించారు. దీంతో ఆమెను యుటిఎఫ్ నాయకులు తమ్మినేని వైకుంఠరావు, డొంకాన పాపారావు, మారం కుమారస్వామి, దవళ వైకుంఠరావు, నరేష్, ఇ.ధర్మారావు అభినందించారు.

గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కళ్యాణి

పారదర్శకంగా సామాజిక తనిఖీలు

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గురుగుబిల్లి గ్రామంలో నిర్వహించిన సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించినట్లు డిఆర్‌పి బి.ఎల్లారావు అన్నారు. బుధవారం గురుగుబిల్లిలో సర్పంచ్ బాడిత కళ్యాణి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈ ఏడాది రూ.40 లక్షలతో ఉపాధిహామీ నిధులతో పనులు చేపట్టడం జరిగిందని, ఇందులో రూ.33 లక్షలు వేతనదారులకు వేతనాల కింద చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. రూ.7 లక్షలు మెటీరియల్ కాంపోనెంట్ కింద ఖర్చు జరిగిన వాటికి సామాజిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వివరాలను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.లక్ష్మణరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు బాడిత చిట్టిబాబు, మాజీ సర్పంచ్ బాడిత రాంబాబు, టిఎ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ నేతల రామారావు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలి

ప్రజాశక్తి- నరసన్నపేట

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలని ప్రొహిబిషన్ డిపార్ట్‌మెంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.రమణమూర్తి అన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యాన బుధవారం ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుక నిర్వహించారు. నాయకత్వ ప్రాముఖ్యతను, నాయకత్వ లక్షణాలను, విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యా సంస్థల చైర్మన్ ఎం.ఎస్.మణి మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి, అంకితభావం, శ్రేష్టత, నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలిపారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్ నూతనంగా నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో క్రమశిక్షణను, నైతిక విలువలను, బాధ్యతలను పెంపొందించు జేయాలన్నారు. కార్యక్రమంలో వాసుదేవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ రమణమూర్తి

కూటమితోనే సంక్షేమం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మండపల్లిలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం వైసిపి హయంలో జరిగిన చెడు, ప్రస్తుతం అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మంచిని గుర్తించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటిలోనూ ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తోట వీధి వద్ద అండర్ పాస్ వే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి కోరారు. మండలంలో అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉన్నత పాఠశాలకు అప్రోచ్ రోడ్లు వేయాలని విన్నవించారు. ఒరియా అధ్యాపకులు లేకపోవడం ఇబ్బందిగా ఉందని హెచ్ఎం విప్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎల్.పద్మనాభం, పిఎసిఎస్ అధ్యక్షులు పెద్దిన బాబ్జీ, దక్కత ఢిల్లీరావు, అనిల్, గిన్ని బాలరాజు, కామేశ్వరరావు, మెరుగు సూర్యనారాయణరెడ్డి, సహదేవ్‌రెడ్డి, దూపాన సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పలాస : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని అల్లుకోలులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, దువ్వాడ శ్రీహర్ష, వెలుగు ఎంఎంఎస్ అధ్యక్షులు గండుబారికి శాంతమ్మ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మెళియాపుట్టిలో నిర్వహించిన తొలి అడుగు భాగంగా టిడిపి మండల మాజీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఒట్టు కోళ్ల చక్రి, ఎస్ఎంసి చైర్మన్ చినబాబు, శంకర్‌రెడ్డిలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.

శ్రీకాకుళం సిటీ: సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయమని

ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న విప్ అశోక్

ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగర కార్పొరేషన్ పరిధి హయాతినగర్ 43, 44, 45 వార్డుల్లో బుధవారం ఇంటింటికి వెళ్లి కూటమి పాలనను వివరించారు. సమస్యలను తెలుసుకుంటూ, సత్వరమే కొన్ని సమస్యలకు పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి పౌరుని సమస్య తీర్చాలనే ముందుకు వెళు_న్నానన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

పలాస : పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ, హరిశంకర్ థియేటర్ ఏరియా, శివాజీ నగర్, సూదికొండ ఏరియా, లేబర్ కాలనీ, ఐటి కాలేజీ ఏరియా, మారుతీనగర్, వివేకానంద కాలనీ, సాహెబ్ కాలనీ, రోటరీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కవిటి: మండలంలోని మాణిక్యపురం ఫీడర్‌లో ఆర్‌డిఎస్-ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో మాణిక్యపురం, ప్రధానపుట్టుగ, కాకర్లపుట్టుగ, కణితిపుట్టుగ గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నరసన్నపేట: మండలంలోని శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎఇ నరసింహ కుమార్ తెలిపారు. దేవాది 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి కిల్లం ఫీడర్‌పై చెట్టు కొమ్మలు తొలగిస్తామనానరు. దేవాది, గోపాలపెంట, మాకివలస, కిల్లాము, రావులవలస, శ్రీరాంపురం గ్రామాల పరిధిలోని వ్యవసాయ పంపుసెట్లకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కోటబొమ్మాళి: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఇఇ నరసింహాకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కోటబొమ్మాళి, కొత్తపేట, జర్జంగి, కస్తూరిపాడు, దుప్పలపాడు, శ్రీజగన్నాథపురం, సరియాబొడ్డపాడు, యలమంచిలి, లఖందిడ్డి, గంగరాం గ్రామాలకు, నిమ్మాడ సబ్ స్టేషన్‌పరిధిలోని గట్లపాడు, వాండ్రాడ, సుబ్బారావుపేట, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి, నిమ్మాడ, ఎత్తురాళ్లపాడు, హరిశ్చంద్రపురం, తులసిపేట, బాపన్నపేట, పంతులుపేట, మహాదేవుపురం, నిమ్మాడ కూడలిలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

పొందూరు: మండలంలోని లోలుగు సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు ఈనెల 18న విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఇఇ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు మరమతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. నందివాడ ఫీడర్ సంబంధించి బురిడీ కంచరాం, నందివాడ, నరసాపురం, భగవాన్ దాసుపేట, కేశవదాస్ పురం తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు.

ప్రింటర్ అందిస్తున్న కృష్ణారావు

పాఠశాలకు ప్రింటర్ వితరణ

వజ్రపుకొత్తూరు: మండలంలోని పల్లిసారథి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అండమాన్‌కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బయ్య కృష్ణారావు తన తల్లిదండ్రులు బొడ్డేశ, సావిత్రమ్మల జ్ఞాపకార్థంగా రూ.15 వేలు విలువైన ప్రింటర్‌ను వితరణ చేశారు. ప్రధానోపా ధ్యాయుడు వై.కాంతారావును బుధవారం కలిసి ప్రింటర్‌ను అందజేశారు. పాఠశాల విద్యార్థుల అంతర్గత పరీక్షల నిర్వహణ, ఇతర అవసరాలకు ప్రింటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సర్పంచ్ బత్తిని కుసుమ హేమంతరావు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ దున్న కవితరమేష్‌లు చొరవ తీసుకుని గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి దోహద పడు తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయులు గుంట కోదండరావు, కె.మాధవరావు, ఎం. హరనాథ్, ఎన్.విష్ణుమూర్తి, ఎస్.పాపారావు, బి. అన్నపూర్ణ, సీతమ్మ, నాగభూషణ్‌రావు, శివాజీలు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపిడిఒగా వెంకటరావు

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం మండల పరిషత్ డిప్యూటీ ఎంపిడిఒగా ఎల్.వెంకట రావు బుదవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది ఆయనకి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ టి.భవానీశంకర్ అధ్యక్షతన పి-4 సర్వేపై ఎంపిడిఒ రామారావు కార్యదర్శులతో సమీక్షించారు.

వరి గట్లపై కందిసాగుతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

వరి పండించే రైతులు గట్లపై కంది సాగు చేయ్యడం ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకొనే అవకాశం ఉందని ఎఒ రాళ్లపేట అప్పారావు సూచించారు. మండలంలోని ఆకాశలక్కవరంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి గట్లపై ప్రతి మూడు అడుగులకు ఒకటి చొప్పున్న కంది గింజలు వరి గట్ల వాలులో నాటుకోవాలన్నారు. వరిపైరుకు అందే పోషకాలు, తేమ తప్ప కందికి ప్రత్యేకమైన చర్యలు ఏమీ అవసరం లేదన్నారు. ఈ నెలలో విత్తుకున్న కంది జనవరి నాటికి పంటకు వచ్చేస్తుందన్నారు. ప్రస్తుతం 100 శాతం రాయితీపై కంది విత్తనాలు మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క ఎకరానికి సరిపోయేందుకు కిట్ల రూపంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, ఉద్యాన సహాయకురాలు మంచాల లలిత, రైతులు కప్ప మాకులు, పరపటి అప్పలరాజు, పరపటి యోగేశ్వరరావు,

సంతబొమ్మాళి : మాట్లాడుతున్న ఎఒ అప్పారావు

మోడి రమేష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలం లఖందిడ్డిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని టెక్కలి ఎడిఎ జగన్మోహనరావు ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డిఎపిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, ఎడిఒ బి.అరుణ, కర్రి అప్పారావు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పలాస : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్ అధ్యక్షతన బదిలీ ఉపాధ్యాయులకు ఇన్‌ఛార్జి డిప్యూటీ డిఇఒ పి.విలియం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.చిట్టిబాబు, సంయుక్త రాణి పట్నాయక్, కె.మాధవరావు, కె.జోగారావు, టి.రఘురామకృష్ణ పాల్గొన్నారు.

అలాగే మండలంలోని శాసనాం పాఠశాలలో బి.నాగమణి, డి.శ్రీదేవి, డి.ఉషారాణిలు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ మేరకు పాఠశాల ఆవరణలో బుధవారం ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుధవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిత్తశుద్ధితో పనిచేస్తే విద్యార్థుల మనసుల్లో అచిరకాలం గుర్తుండిపోవచ్చు అన్నారు. చేసిన సేవలే గుర్తింపు నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వరప్రసాద్, జి.వెంకటరమణ, బి.ఇంద్రతనయ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బిఇడ్ నాలుగో సెమిస్టర్ నోటిఫికేషన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం అనుబంధ బిఎడ్ కళాశాలల నాలుగో సెమిష్టర్ పరీక్షలు నిర్వహనకు ఎగ్జామినేషన్స్ డీన్ ఎస్.ఉదయ్‌భాస్కర్ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆగస్టు 12 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం ఇచ్చారు. 19 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. కళాశాల్లో ఫీజులు స్వీకరిస్తారు.

టిడిపి మండల అధ్యక్షునికి అభినందన

లావేరు: లావేరు మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి సురేష్‌కు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సురేష్‌ను టిడిపి మండల అధ్యక్షునిగా టిడిపి అధిష్టానం 9వసారి అవకాశం ఇవ్వడంతో బుధవారం తామాడ పంచాయతీ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రౌతు కృష్ణంనాయుడు ఆధ్వర్యంలో సురేష్‌కు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లె శ్రీనువాసరావు, మహంతి సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధనకు పరిమితం చేయాలి

మాట్లాడుతున్న రమణమూర్తి

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనకు పరిమితం చేయాలని, బోధనేతర పనులు అప్పగించటం వలన విద్యా ప్రమాణాలు దిగజారుతాయని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి రమణమూర్తి ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. నగరంలోని క్రాంతి భవన్‌లో ఎస్‌టియు ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోరుకునే వారయితే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే పరిమితం చేయాలని, పేదరికంతో కొట్టుమిట్టాడే ప్రభుత్వ పాఠశాలల తల్లుల ఖాతాల్లో డబ్బులు వేయడం వారికి కొంత తోడ్పాటును అందించడం అవుతుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాసరావు, ఎం.మురళీధర్, ఎం.తేజ పాల్గొన్నారు.

నేత్రాలను పరీక్షిస్తున్న జానకిరామయ్య

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కొత్తూరు : స్థానిక రెడ్‌క్రాస్ మండల కన్వీనర్ పొగిరి రవి ఆధ్వర్యాన విజయనగరం పుష్పగిరి నేత్రాస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సమస్థ సహకారంతో ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఆప్తాలామిక్ వైద్యాధికారి యిప్పిలి జానకిరామయ్య 125 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించగా, 43 మందికి ఆపరేషన్‌కు ఎంపిక చేసి విజయనగరం పంపించారు. రోగులకు ఉచితంగా ఆపరేషన్, మందులు, ప్రయాణ సౌకర్యం కల్పించారు. క్యాంపు కో-ఆర్డినేటర్ హరిబాబు, ఆలయ గుమస్త, భోగి వెంకటరమణ పాల్గొన్నారు.

క్రీడాకారుల పయనం

టెక్కలి : ఈ నెల 17 నుంచి 20 వరకు తమిళనాడు రాష్ట్రం నమ్మకల్ జిల్లాలో నిర్వహి ంచనున్న సౌత్ జోన్ నెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు ఎంపికైందని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బాడాన నారాయణరావు తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఎంపికైన జిల్లా జట్టు బుధవారం పయనమయ్యారని తెలిపారు. సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు కె.కె.రామిరెడ్డి, కాపల రఘునాథరావు, లక్ష్మణరాజాలు అభినందించారు.